



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 7 నవంబర్ 2025 : పేజీలు 11


# వసతి గృహాలను తనిఖీ చేయాలి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 11) : జిల్లాలోని వసతి గృహాలను అధికారులు ఎప్పటికప్పుడు తనికీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. వసతి గృహాల నిర్వహణపై గురువారం విక్టోరియా మెమోరియల్ హోంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సక్షేమ అధికారులు, గురుకులాల ఆర్సీవోలు, డీసీవోలు, విద్యాశాఖల అధికారులతో కలసి ఫడ్ సేఫ్టీ, విద్యా విధానం, బోధనలు, న్యూట్రిషియన్, సానిటేషన్, ఎడ్యుకేషన్, హెల్త్ తదితర అంశాలపై సమీక్షించారు. ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడీవోలు వారి పరిధిలోని అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీ చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ కార్డును రూపొందించి వారి ఆరోగ్య

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

వివరాలను అందులో పొందుపర్చాలని సూచించారు. వసతి గృహాల్లో నాణ్యమైన కూరగాయలను, ఆహార పదార్థాలను వినియోగించాలని, రాత్రి వేళ్లలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. డైనింగ్‌హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, కెచిన్‌షెడ్ పరిసర ప్రాంతాల్లో నిత్యం సానిటేషన్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్పేర్ అధికారి రామారావు, ఎస్టీ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, బీసీ మైనారిటీ సంక్షేమాధికారులు, సంబంధిత ఆర్డీవోలు, గురుకులాల ప్రిన్సిపాల్స్, అధికారులు పాల్గొన్నారు.

### మిగిలిన స్థలాన్ని

# కబ్జాకు వదలడం దారుణం...




మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 6): మణికొండ మున్సిపల్ పరిధిలోని హెచ్ఎమ్‌డిఎ చట్ట ప్రకారం తిరుమల హిల్స్ కాలనీ ఏర్పాటు చేసిన సమమంలో 6054 గజాల స్థలం ప్రజా ప్రయోజనాలకు వదలడం జరిగింది. అందులో కాస్త భాగం కబ్జాకు గురి కావడం తెలిసిందే. ఇదే విషయమై పలు మార్లు చెప్పినా పట్టించుకొక పోవడంతో ప్రస్తుతం హైడ్రా అధికారులు స్పందించి స్థలాన్ని కాపాడుతూ పెన్సింగ్ వేయడం సరియైనదే కాని పెన్సింగ్ దాదాపు 5వేల గజాల స్థలం వరకే ఉన్న దని మిగిలిన స్థలాన్ని కబ్జాకు వదలడం దారుణమని ప్రజలు వాపోతున్నారు. ప్రజా ప్రయోజనాలకు వాడాల్సిన దాన్ని చెత్తా చెదారంతో పేరుకపోడం చూసి ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా ప్రజలు ఎవరు లోపలికి రావోద్దన్ని హైడ్రా అధికారులు హెచ్చరిస్తూ బోర్డు పెట్టడం వింతగా ఉందని బిఆర్ఎస్ నాయకులు ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాం దూళిపాళ, కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, రామసుబ్బారెడ్డి, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, ఆరిఫ్‌మహమ్మద్, సుమనళిని, బాబురావు, దేవి ప్రియా, బి. ఎస్. రెడ్డి, రఘునాథ్‌రెడ్డి త దితరులు పాల్గొన్నారు.

### ఇండ్లు కోల్పోతున్న వారికి

# నష్టపరిహారం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 06): కోడంగల్ లోని నేషనల్ హై వే 163 మహబూబ్ నగర్ నుండి చించోళి వరకు రోడ్డు వైనింగ్ పనులకు సంబంధించి స్ట్రక్చర్స్(కట్టడాలు) కోల్పోతున్న వారితో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... (ఆర్ ఓ డబ్ల్యు )లో గల 107 మందికి కట్టడాలలో 55,114 చదరపు అడుగుల కట్టడాలకు నోటిఫికేషన్ జారి చేయడం జరిగిందని, ఇందులో బాగంగా కట్టడాల విలువ, బోర్

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వేల్స్ విలువ , చెట్ల విలువ ల ను చూసి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు బాదితులు సమ్మతించినందున వారికీ పది రోజుల్లో నష్ట పరిహారం అందించబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసిల్దార్ రామ్ బాబు, సుపరింటేన్డేంట్ నఫీష్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనుచరులు నా భూమి కబ్జా చేయాలని చూస్తున్నారు

## మంత్రి శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేసిన బాధితుడు నాగరాజు

వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 06): నేను కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేయాలని చూడడమే కాక, నవాబ్ పేట్ ఎమ్మార్వో ముందే చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నాపై దాడికి పాల్పడ్డాడు. ఆయనతో నాకు ప్రాణహాని ఉందని నవాబ్ పేట్ మండలం, చించల్ పేట్ గ్రామానికి చెందిన మునుగాల నాగరాజు తండ్రి జంగయ్య తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించారు. బాధితుడు మునుగాల నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. 2020 సంవత్సరంలో డాక్యుమెంట్ నెంబర్ 40/2020 గల భూమిని తన తల్లి మునగాల జంగమ్మ పేరుమీద కొనుగోలు చేయడం జరిగింది. అట్టి భూమిలో నాటి నుంచి నాగరాజు కబ్జాల ఉన్నారు. కానీ ఈ మధ్య అదే గ్రామానికి చెందిన ఎమ్మెల్యే అనుచరులు సడాకు మానెయ్య కొడుకులు సడాకు రవి, సడాకు రాజేందర్ లు నా భూమిలోకి అక్రమంగా చొరబడి కడీలు విరగొట్టారు. దాంతో గత నెల 30వ తారీకు గురువారం నాడు నవాబ్ పేట్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి భూమి సర్వే చేయమని అధికారులను కోరడం జరిగింది. అదే సమయంలో మండల కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే కాలే యాదయ్య వీడు ఇక్కడ ఎందుకు ఉన్నాడు వీడికి ఏం పని.. వీడియోలో ఏం మాట్లాడావ్ అంటూ నా చెంపపై కొట్టడం జరిగింది. అయినా ఆయనపై ఎవరు చర్యలు తీసుకోవడం లేదు. పైగా నా భూమి కబ్జా చేయాలని చూస్తున్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆయన అనుచరులతో నాకు ప్రాణహాని ఉంది.




కాబట్టి దయచేసి నా భూమి నాకు ఇప్పించి నా ప్రాణాలు కాపాడాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందించారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురువారం బాధితుడు జిల్లా కలెక్టర్‌ను కలువగా ఇంటి నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని ఆదేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపినట్లు నాగరాజు పేర్కొన్నారు.

# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడి చేయూత

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ (పేట) గ్రామానికి చెందిన కలకొండ వెంకయ్య అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల కిందట మృతిచెందాడు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోసుల వెంకటేష్‌యాదవ్ గురువారం స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వెంకయ్య మృతితో ఆయన కుటుంబ ఇబ్బందులను గుర్తించి తనవంతుగా తోడ్పాటునిచ్చినట్లు తెలిపారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో ఫిరోజ్‌నగర్‌కు చెందిన యాతం రాజు, కలకొండ రమేష్, కుమార్ తదితరులు ఉన్నారు.



# గోతులమయంగా ఆర్కపల్లి - జంగుతాండ మట్టిరోడ్డు

▸▸ వర్షాలకు బురదగుంటగా మారిన మట్టిరోడ్డులో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న కూభ్యతాండ, అందుగులతో పాటు వివిధ తాండాల ప్రజలు, వాహనదారులు

▸▸ మట్టిరోడ్డును బీటిగా మార్చాలని యేండ్ల కాలంగా స్థానికులు చేస్తున్న విన్నపాలు బుట్టదాఖలు ▸▸ ఆర్కపల్లి-జంగుతాండ రోడ్డును బీటిగా మార్చేలా ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని విజ్ఞప్తి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): మాడ్గుల మండలం ఆర్కపల్లి నుండి జంగుతాండ వరకు ఉన్న మట్టిరోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు పలుచోట్ల గోతులు ఏర్పడి బురదగుంటలను తలపిస్తున్నది. ఈ రహదారిలో ఆర్కపల్లి నుండి జర్పులతాండతో పాటు ఇదే గ్రామపంచాయతి జంగుతాండ మీదుగా కూభ్యతాండ, అందుగులతో పాటు వివిధ తాండలకు నిత్యం రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, రైతులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు 3 కిలోమీటర్ల మేర ఉన్న మట్టిరోడ్డును బీటిగా మారిస్తే ఆయా గ్రామాలు, తాండాల ప్రజల రాకపోకలకు మేలు జరుగుతుంది. ప్రతియేటా వర్షాకాలంలో గోతుల మయంగా మారే ఈ రహదారిని గతంలో ఆర్కపల్లి సర్పంచ్ ఏర్పుల జంగయ్య ప్రత్యేక చొరవచూపి గోతుల్లో మొర్రంమట్టితో చదును చేయించినప్పటికి ఇటీవల కురిసిన వర్షాలకు యధాస్థితికి చేరింది. దీంతో అందుగుల, కూభ్యతాండ, మక్తతాండ, జంగుతాండల ప్రజలు, వాహనదారులు ఆర్కపల్లికి చేరుకోవడానికి చుట్టూరా పల్లెతాండ, ఆకిరెడ్డిపల్లి మీదుగా దూరభారంతో రాకపోకలు సాగించాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ రహదారిని బిటిగా మార్చాలని గత ప్రభుత్వ హాయంలో అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు ఆర్కపల్లితో పాటు వివిధ తాండల ప్రజాప్రతినిధులు, నాయకులు విన్నవించినప్పటికి ఎలాంటి ఫలితం లేకుండ పోయిందని వారు విచారం వ్యక్తం చేశారు.

## మట్టిరోడ్డును బీటిగా మార్చితే ప్రజల ఇబ్బందులు తొలగుతాయి



**కల్లు తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్, ఆర్కపల్లి**

ఆర్కపల్లి నుండి జంగుతాండ వరకు మట్టిరోడ్డులో వర్షాలకు గోతులు ఏర్పడి కనీసం కాలినడకన సైతం రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిలో నిత్యం రాకపోకలు సాగించే మక్తతాండ, కూభ్యతాండ, అందుగుల, అంతంపేటతో పాటు జర్పులతాండ, దుబ్బతాండ, బావోజీతాండాల ప్రజలు, రైతులు, వాహనదారుల ఇబ్బందులను గుర్తించి ఆర్కపల్లి నుండి జంగుతాండ వరకు ఉన్న మట్టిరోడ్డును బీటిగా మార్చాలి.

## బీటిగా మార్చేలా చర్యలకు ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపించాం



**ఏర్పుల జంగయ్య, మాజీ సర్పంచ్, ఆర్కపల్లి**

ఆర్కపల్లి గ్రామం నుండి జంగుతాండ వరకు సుమారు 3 కిలోమీటర్ల మట్టిరోడ్డును బీటిగా మార్చాలని గతంలో తమ గ్రామంతో పాటు సమీపంలో గ్రామాలు, తాండాల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులం కలిసి అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిసి విన్నపించడం జరిగింది. అయినప్పటికి ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆర్కపల్లి నుండి జంగుతాండ వరకు మట్టిరోడ్డును బీటిగా మార్చడం వల్ల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల వాహనదారులు, రైతులకు కలిగే ప్రయోజనాన్ని ఇటీవలే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వివరించడంతో ఆయన సానుకూలంగా స్పందించారు.

# జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఘనవిజయం తథ్యం

– కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్ నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత జవహర్‌లాల్‌నాయక్ అన్నారు. ప్రజలందరి ఆధరాభిమానాలతో జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఘన విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో గురువారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి తాను పాల్గొన్నట్లు జవహర్‌లాల్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలంతా కాంగ్రెస్‌కు ఓటువేసి నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఉద్ఘాటిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తనతో పాటు కాంగ్రెస్ నాయకులు తులసీరాంనాయక్, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారని జవహర్‌లాల్ నాయక్ తెలిపారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులుధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందండి మార్కెట్ చైర్మన్ యాట గీత నర్సింహా

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్06) రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ కోరారు. గురువారం ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామ సమీపంలో ఉన్న కాటన్ మిల్లులో ఆమె పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు మధ్య దళారీల ప్రమేయం లేకుండా తక్కువ తేమతో కూడిన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులను ఆదుకునేందుకు, గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు వసుపుల శ్రీశైలం, జంగయ్య గౌడ్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 06): జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది అని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వాల్ చెప్పారు. గురువారం ఎల్లినగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, ఆమనగల్లు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ పుంజాల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ పద్మశాలి సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి మద్దతు తెలిపినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొంగరి శేఖర్, కోశాధికారి గోపు రవికుమార్, ఉపాధ్యక్షులు క్యామ పుల్లయ్య, ముఖ్య సలహాదారులు నామాల సుభాష్, జాయింట్ సెక్రటరీ ఉస్కమూరి మనోహర్, ఆడిటర్ పెండెం లక్ష్మయ్య, ఆర్గనైజర్ ఎలికంటి నరేందర్, నామాల అశోక్ పాల్గొన్నారు.



# వ్యక్తి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 06):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీకి చెందిన గుజ్జరోలు అర్చన, ఆమె భర్త గుజ్జరోలు అశోక్ సోదరుడు నరసింహులు (36) జీవనోపాధి కోసం ప్యాసింజర్ ఆటో నడుపుతున్నాడు. ఈనెల 5న ఉదయం 10గంటల ప్రాంతంలో తన మొబైల్ ఫోన్ ను ఆటోలో ఉంచి టీ తాగడానికి దుర్గా నగర్ కు వెళ్లాడు. అతను తిరిగి వచ్చి ఆటోను తనిఖీ చేసేసరికి తన మొబైల్ ఫోన్ కనిపించడం లేదని గమనించి, అది దొంగిలించబడిందని గ్రహించాడు. మధ్యాహ్నం 2గంటలకు అర్చన భర్త కలత చెంది మానసిక స్థితిలో ఇంటికి వచ్చి, మద్యం సేవించి, భోజనం చేసి నిద్రపోయాడు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో అతను నిద్ర లేచి ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. అతను దుకాణానికి వెళ్లి త్వరలో తిరిగి వస్తాడని కుటుంబ సభ్యులు భావించారు. కానీ అతను తిరిగి రాలేదు. దీంతో అర్చన తన భర్త గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో అర్చన పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## గ్రామాల్లో బెల్టు షాపులను అరికట్టండి

**– బీజేపి మండలాధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి**

కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 6): గ్రామాల్లో బెల్టు షాపులను అరికట్టాలని కోరుతూ కొందుర్గు మండల బిజేపి అధ్యక్షులు సి లక్ష్మీకాంతరెడ్డి గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లేఖ వ్రాశారు. గత 12 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్న మద్యం ప్రజల జీవితాలను నాశనం చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో అయితే బెల్టు షాపులు వీధి, వీధికి వెలుస్తున్నాయని, అడ్డు అదుపు లేకుండా విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, దీని వల్ల అనేక కుటుంబాలు నాశనం అవుతున్నాయని, బెల్టు షాపులు ఎనీ టైం మందు అనే విధంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువత మద్యానికి బానిసలుగా మారి తమ ఉజ్వల భవితను కోల్పోతున్నారని లేఖలో పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బెల్టు షాపులను అరికట్టి, మద్యం మహమ్మారి ద్వారా చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలను ఆదుకోవాలని లేఖలో ఎమ్మెల్యేను కోరారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 6): అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఎల్ రవీందర్ నాయక్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండల కేంద్రం శివారులో ఉన్న కేజీబీవి పాఠశాల పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని టీఎస్ 07యుఎల్ 1198, టీఎస్ 07యుఎం 8289 నంబర్లు గల టిప్పర్లలో తరలిస్తున్నారనే సమాచారం మేరకు కొందుర్గు జీపివో కావలి హరీష్ అక్కడికి వెళ్లి చూడగా, రెండు టిప్పర్లు మట్టి లోడ్‌తో షాద్‌నగర్ వైపు వెళ్లాయని తెలిపారు. మట్టిని తవ్వుతున్న హిటాచిని డ్రైవర్ అక్కడే వదిలేసి పారిపోయాడని, మట్టి త్రవ్విస్తున్న సంతోష్‌రెడ్డి, టిప్పర్ యాజమాని మాలిక్ లపై జీపివో హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కలెక్టరేట్ ఎదుట బొమ్మరాస్‌పేట ప్రజల ఆందోళన

● తూంకుంట చెత్త యార్డు నిర్మాణానికి వ్యతిరేకం

● సారవంతమైన వ్యవసాయ భూముల్లో డంపింగ్ యార్డు వద్దని కలెక్టర్‌కు విన్నపం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (నవంబర్ 6):** తూంకుంట పురపాలక సంఘం పరిధిలో బొమ్మరాస్‌పేట గ్రామానికి సమీపంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే ప్రతిపాదనపై గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 322లో ఉన్న ప్రభుత్వ భూమిని చెత్త డంపింగ్ యార్డుగా మార్చేందుకు పురపాలక కమిషనర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదన పంపినట్లు తెలిసి గ్రామస్థులు గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ, ఆగ్రహం వ్యక్తం చేశారు.

బొమ్మరాస్‌పేట గ్రామస్థులు, పరిసర ప్రాంత ప్రజలు కలిసి ఈ విషయమై సమావేశమై జిల్లా కలెక్టర్‌కు విన్నపపత్రం సమర్పించారు. ఆ భూమి ఇప్పటి వరకు పశువుల మేతకు, రైతుల సాగుకు ఉపయోగపడుతోందని వారు తెలిపారు. సారవంతమైన ఈ భూముల్లో చెత్త యార్డు ఏర్పడితే పంటలకు నష్టం కలగడమే కాకుండా కాలుష్యం తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

"మా గ్రామానికి తూంకుంట చెత్త తరలించడం సరైంది కాదు. తూంకుంట గ్రామంలోనే చెత్తను వేరు చేయడానికి సౌకర్యాలు ఉన్నాయి. మా గ్రామం అభివృద్ధి దిశగా సాగుతున్న ఈ సమయంలో చెత్త యార్డు ప్రతిపాదన పూర్తిగా అన్యాయం" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

గ్రామ ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తమ విన్నపాన్ని అందజేశారు. ఈ ప్రతిపాదనను తక్షణమే రద్దు చేసి, భూమిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ నిరసనలో గ్రామస్తులు రవి కిరణ్ రెడ్డి, నర్సింహా రెడ్డి,లక్ష్మా రెడ్డి,జైహింద్ గౌడ్,నాగిరెడ్డి,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 15 జరిగే ప్రతేక లోకాదలత్‌కు న్యావాదులు సంహరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి

**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 06):** వికారాబాద్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.జరిగిన సమావేశం లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15 తేదీన జరుగనున్న ప్రతేక లోకాదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు రాజిపదేవిదంగా న్యాయవాదులు సహకరించాలని అదేవిదంగా కోర్ట్ ఆవరణలో లో నిర్వహిస్తున్న మెడియేషన్ మీడియేషన్ యాక్ట్ 2023 ప్రకారమీ నడుతున్నది అది సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం దానికి మొత్తం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుంది అది వాలెంటరీ వేవస్థ మాత్రమే ఇందులో ఎవరి బలవంతము ఉండదు అని తెలిపారు. ఈ ప్రత్యేక లోకాదాలత్ వికారాబాద్ జిల్లా నుండి అధికసంఖ్యలో రాజి పడేలా అందరు సహకరించాలని అయన తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా అదనకు న్యాయమూర్తి చంద్రకిశోర్. జిల్లా న్యాయసేవ సెక్రటరీ వెంకటేశ్వర్లు. ప్రిన్సిపాల్ జూనిర్ న్యాయమూర్తి ఖీ శాంతి లత మరియు బార్ ప్రెసిడెంట్ బస్వారాజ్ వైఎస్ ప్రెసిడెంట్ శంకరయ్య సెక్రటరీ వెంకట్ రెడ్డి.న్యాయవాదులు లవకుమార్ గోవర్ధన్ రెడ్డి గోపాల్ రెడ్డి కమల్ రెడ్డి సంపూర్ణనానంద్ మాధవరెడ్డి నాగరాజు అశోక్ కుమార్ రవీందర్ వసుందర రమేష్ కుమార్ మరియు బార్ న్యాయవాదులు పాలుగోన్నారు.

# బంజారాల గర్వకారణం సేవాలాల్ మహారాజ్

అన్నోజిగూడలో రేపటి నుండి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 06) : బంజారాల ఆరాధ్యదైవం, సంఘ సంస్కర్త, ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం రేపటి నుండి ఘనంగా ప్రారంభం కానుంది. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబ మాత, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మూడు రోజులపాటు ఆధ్యాత్మిక కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యు లు తెలిపారు. శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారాలే కాకుండా యావత్తు సమాజానికి సన్మార్గాన్ని చూపిన మహోన్నత వ్యక్తి. బ్రిటిష్, నిజాం పాలన కాలంలో బంజారాలు ఎదుర్కొన్న కష్టాలను తొలగించి, వారిని సన్మార్గంలో నడిపించిన ఆధ్యాత్మిక శక్తిగా ఆయనను బంజారాలు ఆరాధిస్తారు.

ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మతమార్పిడుల నిరోధం వంటి అంశాల్లో ఆయన చూపిన దారిని ఈ రోజు కూడా అనుసరిస్తున్నామని బంజారా పెద్దలు తెలిపారు. నవంబర్ 8 నుండి 10 వరకు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తి కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నారు. చివరి రోజు 10వ తేదీ సోమవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం, అనంతరం అన్నదానం జరగనుందని



నిర్వాహకులు తెలిపారు. గురువారం మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బంజారా పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు సరైంది కాదు

సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్




కొడంగల్, మేజర్‌న్యూస్ (నవంబరు 6): ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు సరైంది కాదని సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తాండూర్‌లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్‌తో పాటు పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేయడం సమంజసం కాదన్నారు. ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం అణచి వేయాలని చూస్తే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. కేసులను ఎత్తేయాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన జగదీష్‌ను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం



జగదీష్‌ను పరామర్శిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి

**వికారాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 06):** తాండూరు మండలం చంద్రవంచ వద్ద ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన జగదీష్‌ను వికారాబాద్ ఇషా ఆస్పత్రిలో తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. జగదీష్ ఆరోగ్య పరిస్థితిని తండ్రి నరసింహులు, తల్లి యశోద, సోదరుడు ప్రశాంతనుఅడిగి తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ఆయనతో పాటు వికారాబాద్ సీనియర్ నాయకుడు రత్నారెడ్డి ,వెంకట్రెడ్డి , పన్నాల సాయిరెడ్డి,అశోక్, శేఖర్ తదితరులు ఉన్నారు.

**PUBLICE NOTICE**

The General Public is hereby informing that Smt. Kadapola Devamma W/o Kadapola Narsimha, Aged about 47yrs,Occ House wife R/o H.No. 10-61, Ambedkarnagar, Ghatkesar Village, Ghatkesar Mandal, Medchal Malkajgiri District, Telangana State, 501301 (Aadhar no 374895933342) approached my Client's Bank i.e., IndusInd Bank Ltd., Thirimalagiri Branch, 500015 with a Request to advance of Housing Loan by mortgaging his property described below: Description And Location of the Property

All that the House bearing No.10-61,(PTIN NO 1229103050) IN Gramakantam Admeasuring 291 sqyds or 243.3 sq.mts, constructed with a built up area total 3,978 sft.,in (Nature of the roof is R.C.C 1989 SFT.,GROUND FLOOR AND FIRST FLOOR 1989 SFT.,) situated at ghatkesar village, under Ghatkesar Muncipality, Ghatkesar Mndal, Medchal Malkajgiri District under S.R.O Ghatkesar and Bounded by NORTH:G.P ROAD, SOUTH: H.NO.10-58 OF K.RAJU, EAST: G.P.ROAD, WEST:H.NO.10-59 OF K.MALLESH. That on behalf of My client, I caution the general public, if any person/ In- stituation, is having any objections, claims, interest for the above property, intended person may contact the undersign with relevant documentary proof substantiating his/her/their objections, claims and disputes etc., within (7) days from the date this notice, failing which my client will proceed with transaction by accepting the above said property as security, as if there are no third party claims or objections in respect of above said property and thereafter no claims or objections will be entertained.

**Sd/- PRASHOBH KUMAR K**
Advocate
#7-200/1, Shiva Reddy Guda,
Ghatkesar, Medchal-Malakajgir, Dist

# కిచెన్ గార్డెన్ పరిశీలించిన రామక్రిష్ణారెడ్డి...

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 6)ః మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పచ్చదనం, పరిశుభ్రతను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో మణికొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్‌ను గురువారం మాజీ కౌన్సిలర్ కె.రామక్రిష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతపై అవగాహ న కల్పిస్తున్న విధానాన్ని ఆయన అభినందించారు. విద్యార్థుల్లో జీవన విధానం పట్ల ఆసక్తి పెంచేందుకు ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# మైసమ్మ అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలి

కుటుంబీకులతో కలిసి మైసిగండి మైసమ్మ దేవతను దర్శించుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): మైసమ్మ దేవత అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో విరాజిల్లాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. దక్షిణ తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు పొంది దినదినాభివృద్ధి చెందుతున్న మైసిగండి మైసమ్మ దేవాలయం కల్వకుర్తి నియోజకవర్గంలో ఉండడం ఈ ప్రాంత ప్రజలందరికి గర్వకారణమన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ, శివాలయ, రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 10వరకు కొనసాగే ఉత్సవాలలో భాగంగా రెండోరోజు గురువారం అమ్మవారిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , తన సతీమణి మాధవిరెడ్డి, కుటుంబీకులతో కలిసి దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలత, ఉత్సవ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉత్సవాలలో రెండోరోజు ఆలయ అర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సహస్ర ఛండీయాగం, కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా రాత్రి అమ్మవారి చిన్నరథ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ జ్యోతి, ఉత్సవ నిర్వాహకులు అరుణ్‌నాయక్, భాస్కర్ నాయక్, ఆలయ అర్చక, ఉద్యోగులు మాధారం యాదగిరిగౌడ్, బి. చంద్రయ్య, బీచ్యనాయక్, భాను ప్రకాష్, వెంకటరమణ, కృష్ణ , శ్రీనివాస్, రాములు వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రాంతానికి పట్లోళ్ల కుటుంబం చేసిందేమి లేదు

-వార్డు మెంబర్‌గా గెలవని కార్తీక్‌రెడ్డి ఎంపీని విమర్శించేస్థాయి కాదు : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 6)ః చేవెళ్ల ప్రాంతాన్ని 30,40 ఏళ్లు పాలించిన పట్లోళ్ల కుటుంబం చేవెళ్ల ప్రజలకు చేసిందేమిలేదని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మండిపడ్డారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని ఏకవచనంతో కార్తీక్‌రెడ్డి సంబోధించడం మంచి పద్దతి కాదని, వార్డు మెంబర్‌గా గెలవని కార్తీక్‌రెడ్డి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని విమర్శించేస్థాయి కాదని మండిపడ్డారు. హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు మంజూరు చేయించింది చేవెళ్ల ఎంపీ అని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ సమాధి తప్పదని మండిపడ్డారు. దశాబ్దాల కాలంగా చేవెళ్లను పట్లోళ్ల కుటుంబం పాలించిందే తప్పా అభివృద్ధి మాత్రం చేయాలేదన్నారు. మండలాల్లో ఇప్పటికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేవన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ మొబిలైజేషన్ పేరుతో 800కోట్లు దిగమింగారని ఆరోపించారు. చేవెళ్లను సెంటిమెంట్‌గా వాడుకున్నారే తప్పా ఏ ప్రాజెక్టు తీసుకురాలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో సబితాఇంద్రారెడ్డి మంత్రిగా ఉంటూ అధికారం చెలాయించారని విమర్శించారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి భూసేకరణ బీఆర్ఎస్ పార్టీ కాలయాపన చేసిందన్నారు. ఆ పార్టీ నేతలు భూములు కొన్నాకే భూసేకరణ చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ మెప్పు పొందేందుకే కార్తీక్‌రెడ్డి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై విమర్శలు చేశారని ఎద్దేవా చేశారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి సిగ్గు లేదని, ఇప్పటి వరకు చేసేందేమి లేదన్నారు. పూడూర్‌లో నేవీ రాడార్, హైదరాబాద్-జాతీయ రహదారి నిర్మాణానికి రూ.వేల కోట్లు మంజూరు చేశారన్నారు. ఎమ్మెలే కాలె యాదయ్య 111జీవో ఎత్తి వేయిస్తానని, చేవెళ్ల అభివృద్ధి చేయిస్తా అంటూ పార్టీలు మారారన్నారు. మరి జీవో ఎత్తి వేయించాడా అని, చేవెళ్ల అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎంపీని విమర్శిస్తే సహించేందిలేదన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులుగౌడ్, జైశంకర్, వెంకట్‌రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, వాసుదేవ్‌కన్నా, గాలయ్యా, అభిషేక్‌రెడ్డి, ఆశోక్, కరుణాకర్, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.

# మదాసి కురువ/ మదారి కురువ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

– తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మాదాసి కురువ సంఘం నాయకులు

కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 6): తమకు మదాసి కురువ/ మదారి కురువ ఎస్సీ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని తెలంగాణ మదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం మండల నాయకులు గురువారం స్థానిక తహాశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము మదాసి కురువ కులానికి చెందినా, గ్రామాల్లో మాత్రం కురువ అనే పేరుతో పిలుస్తారని, ప్రభుత్వ గెజిట్‌లో కూడా కురువ అనే కులము ఏ ఇతర వెనుకబడిన తరగతుల కులాలకు సంబంధం లేదు అని, తమ కులం మదాసి కురువ/ మదారి కురువ ఎస్సీ లలో అంతర్లీనమై ఉన్నదని వారు తెలిపారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో రాజ్యాంగం ద్వారా గుర్తించబడిన తమ కులం మదాసి కురువ/ మదారి కురువ ఎస్సీ జాబితాలో ఉందని, కానీ తమకు రెవెన్యూ అధికారులు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా, బీసి కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చి తమకు తీరని అన్యాయం చేశారని, దీని వల్ల తాము సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ పరంగా వెనుక బడ్డామని అన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు మదాసి కురువ/ మదారి కురువ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని వారు వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో



కోయల నర్సింలు, మల్లయ్య, జంగయ్య, బంగారు మల్లేష్, కె చంద్రశేఖర్, కాశ మల్లేష్, యాదయ్య, ఎం రాజు, రాంచంద్రయ్య, కె రమేష్, కె రవి, వెంకటయ్య, కె సత్యయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి రైతులతో సమావేశం

భూనష్ట పరిహారం కింద ఎకరాకు కోటి 10 లక్షలు



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ రైతులతో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపల్లిలో టీజీఐఐసీ సేకరించిన భూములకు ఎకరాకు ఒక కోటి పది లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. భూనిర్వాసుతలకు 121 గజాల స్థలం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తాహసీల్దార్ చిన్నపలనాయుడు, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ గణేష్, ఆర్.స్వర్ణకుమారి, డీటీ రాజు, ఇంజనీర్లు,రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

★మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు గురువారం జూబ్లీ ఉపఎన్నికల్లో భాగంగా ఎల్లారెడ్డిగూడ డివిజన్‌లోబొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.జంగారెడ్డి మట్లాడుతూ...నవీన్‌యాదవ్‌కు డివిజన్ ప్రజలు సపూర్ణ మద్దతు పలుకుతున్నారని,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు వివ రిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలోమార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండురంగారెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్,చంద్రశేఖర్‌రెడ్డి, సురసాని గోపాల్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కుమార్,ఎండి రహీమ్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమెట్టెలు అందజేత



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లికి చెందిన కొంగరి అనిత-చెన్నయ్యల కుమార్తె పెళ్లికి బిఆర్ఎస్ మండల నాయకుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ గురువారం పుస్తెమెట్టెలను అందజేశారు. చెన్నయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ప్రేమ్‌కుమార్‌గౌడ్ వారి కూతురి పెళ్లికి పుస్తెమెట్టెలను అందజేసి అశీస్సులు అందజేశారు. చెన్నయ్య కుటుంబసభ్యులు ప్రేమ్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉడిత్యాల వెంకటేష్, కానం కృష్ణయ్యగౌడ్, సత్యంగౌడ్, ఉదయ్‌కుమార్‌గౌడ్, సాయిగౌడ్, శివగౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల దగ్గర జరిగిన బస్ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకుంటాం...

● వారికుటుంబాలకు ప్రభుత్వం అన్నీరకాలుగా అండగా ఉంటుంది ● ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి వెల్లడి ● ఒక్కొక్కరికి సొంతంగా 20వేలు ఇచ్చిన పట్నం



**తాండూరు,మేజర్ న్యూస్ (నవంబర్ 06):**చేవెళ్ల దగ్గర జరిగిన బస్ ప్రమాదంలో మృతి చెందిన వారి వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్నీ రకాలుగా అండగా ఉంటుంది అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో మొత్తం 19మంది మృతి చెందాగా తాండూరు నియోజకవర్గం కు చెందిన వారే 13మంది మృతి చెందడం బాధ కారం అని అన్నారు మృతి చెందిన వారి కుటుంబాలను తాండూరు లో గురువారం నాడు సాయంత్రం వారి వారి ఇళ్ల దగ్గరకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరపున ఐదు లక్షలు. ఆర్ టీ సి సంస్థ ద్వారా రెండు లక్షలు మొత్తం ఏడు లక్షలరూపాయలమేరకు చెక్ ల రూపంలో బాధితులకు ఇవ్వడం జరిగింది అని. ఇప్పుడు సొంతంగా తాను ఒక్కొక్కరికి ఇరవై వేల రూపాయలచొప్పున ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘటన జరగడం దురదృష్టం అని, అన్నారు హాజీపూర్ లో తల్లీ తండ్రి మృతి చెందిఆనాథలైన ఇద్దరు అడపిల్లలను తమ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటాం అని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్క బాధితకుటుంబాలకు ఇందిరమ్మ ఇళు ళ్ల మంజూరు చేస్తాం అని పేర్కొన్నారు ప్రమాదంలో గాయపడిన వారికి చేవెళ్ల లోని తమ అస్పత్రి లో చికిత్స లు అందిస్తున్నట్లు మహేందర్ రెడ్డి వెల్లడించారు.తాను గతంలో మంత్రిగా ఉన్నప్పుడే బీజపూర్ రోడ్డు మంజూరు కావడం జరిగింది అని, మర్రి చెట్ల కోసం కొందరు కేసు వేశారు అని అది ఇప్పుడు క్లియర్ అయ్యింది అని, దింతో రోడ్డు పనులు ప్రారంభం కావడం జరిగింది అని చెప్పారు.తాండూరు నుండి వికారాబాద్ వరకు కూడా రోడ్డు పనులు కొన్ని నెలల్లో పూర్తి కానున్నట్లు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బాధితకుటుంబాలతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కర ణం పురుషోత్తం రావు, సిద్రాల శ్రీనివాస్, గడ్డలి రవీందర్, రఘు, మాజీ కౌన్సిలర్ శ్రీమతి రవి పర్మిళ, తదితరులు పాల్గొన్నారు.



# అప్పా-మన్నెగూడ ఫోర్ లైన్ రోడ్డు పనులు చేపట్టాలి...

● చిన్న నిర్లక్ష్యం, అతివేగం 20 కుటుంబాలు రోడ్డుపాలు.. ● చేవెళ్ల-మిర్జాగూడ ప్రమాదంలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ● వివిధ రాజకీయ పార్టీల నాయకులు.




పూడూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 6):
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని తాజా మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి ఎక్స్ రోడ్డు చౌరస్తాలో,చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒక చిన్న నిర్లక్ష్యం అతివేగం 20 కుటుంబాలను రోడ్డుపాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు ఫోర్ లైన్ రోడ్డును పను లు జాప్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.గ్రీన్ ట్రిబ్యునల్ వాళ్లకు ఈ ప్రమాదాలు కనబడటం లేదా.! మళ్లీ కేసులు వేస్తే వారిపైన కోర్టు జరిమానా విధించి కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.రైతులు,విద్యార్థులు, ఉద్యోగస్తులు నిత్యం హైదరాబాదుకు ప్రయాణిస్తుంటారు. మిర్జాగూడ ప్రమాదం తనను కలచి వేసిందన్నారు. టోల్ ఫ్రీ, టాక్సీ వసూలు చేస్తూన్న రోడ్డు ఎందుకు సరిగా లేవని ప్రశ్నించారు. అధికారులు మామూళ్ల వసూళ్లు,మొద్దు నిద్రను వీడి డ్రైవర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రయాణికులు అత్యవసర పరిస్థితులలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేవెళ్ల మీర్జాగూడ ప్రమాదంలో చనిపోయిన కుటుంబల వారికి సానుభూతి ప్రకటించి మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్, సీనియర్ నాయకులు వెంకటయ్య, బిజెపి నాయకులు రవీందర్, రాజు, యువజన నాయకులు భూపాల్ ,శంషు హమీద్ వివిధ గ్రామాల యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యంతో ఇబ్బందులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 6):** కొడంగల్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న పనుల్లో జాప్యంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని మైనారిటీ నాయకుడు ఎస్.ఎం.గౌసన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూర్ చేస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణాల కోసం తవ్వి వదిలి రోజులు గడుస్తున్నా పనులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దుకాణా సముదాయాల ముందు తవ్వి వదిలేయడంతో వ్యాపారులకు అవస్థలు తప్పడం లేదన్నారు. అదే విధంగా అంబేద్కర్, వినాయక చౌరస్తా విస్తరణ పనులు ప్రారంభించకపోవంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్‌లు పనులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొబ్బరి కాయలు కొట్టి భూమి పూజ చేసిన తర్వాత రెండు నెలలు, అనంతరం తవ్వి వదిలేసి మరో రెండు నెలలకు పనులు మొదలు పెడుతూ జేసీబీ సహాయంతో తవ్వి వదిలేయడంతో ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



## పెద్దేముల్ ఆంజనేయ స్వామి దేవాలయంలో చోరి

● ముచ్చటగ మూడోసారి చోరి





పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 06):
పెద్దేముల్ మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో వరుసగా మూడో సారి దుండగులు చోరికి పాల్పడ్డారు. గురువారం తెల్ల వారు జామున పెద్దేముల్ నడి బోడ్డులో ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు గుడిలోకి చోరబడి హుండీని పగుల గోట్టి డబ్బులను అపహరించుక పోయారు. గురువారం ఉదయం దేవాలయంకు వెళ్లిన భక్తులు గమనించి పెద్దలకు తెలియచేశారు. ఆలయ కమిటి సభ్యుల పిర్యాదు మేరకు ఎస్ఐ వేణుకుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీతో పాటు సిబ్బంది అక్కడికి వచ్చి దేవాలయంలో పాటు చుట్టు పక్కల ప్రదేశాన్ని పరిశీలించారు.ఆలయ కమిటి సభ్యులతో పాటు గ్రామస్థులతో మాట్లాడారు. దొంగతనాలు జరుగడం ఇది మూడోసారిన గ్రామ ప్రజలు, ఆలయ కమిటి సభ్యులు తెలియచేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుకుమార్ తెలియచేశారు. త్వరల్లో దొంగలను గుర్తించడం జరుగుతుందని పోలీసులు తెలియచేశారు.

## విద్యార్థులకు మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణ గౌడ్ యాత్రాదానం





ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్, 06):
కొర్రెముల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వెంకటాపూర్ మాజీ ఉపసర్పంచ్- పాఠశాల పూర్వ విద్యార్థి కట్ట సత్యనారాయణ గౌడ్ యాత్ర దానం చేశారు. టీజీ ఆర్టీసీ ప్రవేశపెట్టిన యాత్రాదానం - గిఫ్ట్ ఏ బస్ ట్రావెల్ ద్వారా పాఠశాల విద్యార్థులకు గురువారం కట్ట సత్యనారాయణ గౌడ్ యాత్ర దానం చేసి తీర్థయాత్రకు తరలించారు. ఈ సందర్భంగా కట్ట సత్యనారాయణ గౌడ్ ను ఆర్టీసీ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. తీర్థయాత్రలతో విద్యార్థులకు చరిత్ర, సంస్కృతి, దృక్పథాన్ని విస్తరించుకోవడానికి, క్రమశిక్షణ అలవర్చుకోవడానికి, వ్యక్తిగత ఎదుగుదలకు దోహదం చేస్తాయని సత్యనారాయణ గౌడ్ అన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రచారం

### బిజెయంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 06) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి. గురువారం ఆయన మాజీ వైస్ ఎంపీపీ లంకాల పాపిరెడ్డి, గడ్డం శేఖర్ యాదవ్ లతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... జూబ్లీహిల్స్ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని వెల్లడించారు. భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలపై కపట ప్రేమ

- మైనార్టీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసింది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన జల్ పల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 06): జూబ్లీహిల్స్ లో గెలిచేందుకు ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలపై కపట ప్రేమ చూపుతోందని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ లేకపోతే ముస్లింలు లేరు అంటూ యావత్ ముస్లిం సమాజం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సూర్ రెడ్డి కృష్ణారెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ మైనార్టీల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ముస్లింల సంక్షేమం కోసం కృషి చేసిన కేసిఆర్ ను ఎంఐఎం అధినేత అక్బరుద్దీన్ ఓవైసీ అసెంబ్లీ సాక్షిగా పొగడ్తలతో ముంచెత్తిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు. కేసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ముస్లిం మైనార్టీలు ఎంతో అభివృద్ధి చెందారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకున్నందుకు నట్టేట మునిగారని, మరల మైనార్టీలు అలాంటి తప్పు చేయడానికి సిద్ధంగా లేరని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 150 కోట్లు నిధులు మహేశ్వరం నియోజకవర్గానికి మంజూరు చేయించారని అన్నారు. అందులో భాగంగా ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం ఒక్క జల్ పల్లి మున్సిపాలిటీకి 25 కోట్ల నిధులు మంజూరు చేయించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఆ నిధులను రాకుండా చేసి, ముస్లింల అభివృద్ధికి అడ్డుపడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ నిధులను విడుదల చేసి, ముస్లింల పట్ల ఎంత ప్రేమ ఉందో తెలిపాలన్నారు. గత పది సంవత్సరాలలోమైనార్టీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం భారీగా నిధులు అందించింది. రంజాన్ వేడుకలు,మైనారిటి సంక్షేమ దినం, మైనారిటీ పారిశ్రామికవేత్తల కోసం టిఎస్ ప్రైమ్, ఐటి పారిశ్రామిక వేత్తల కోసం ఐటి పార్కు,అనీస్ ఉల్ గుర్బా భవన నిర్మాణం,స్వయం ఉపాధి పథకాలు,మైనారిటీ యువతకు ప్రత్యేక శిక్షణ,ఆజ్మీర్ లో రుబాత్,జామియా నిజామియా యూనివర్సిటీలో అభివృద్ధి పనులు,మక్కామసీదుకు నిధులు,ఫలక్ నుమాలోని జూనియర్ కాలేజీని డిగ్రీ కాలేజీ గా అప్ గ్రేడ్,సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులకు నిధులు,హజ్ కమిటీ ఏర్పాటు,షాదీఖానాల నిర్మాణం,మైనారిటీ విద్యార్థుల కోసం గురుకులాలు,మైనారిటీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్స్, ఇమామ్, మౌజమ్ లకు నెలకు రూ.5000 భృతి,ముస్లింల కోసం సుధీర్ కమిషన్,మైనారిటీ కమిషన్,ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ల కోసం తీర్మానం,ఓన్ యువర్ ఆటో – ఓన్ యువర్ క్యాబ్ పథకం,మైనారిటీ శాఖలో ఉద్యోగాలు,తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా వక్ఫ్ బోర్డు ఏర్పాటు,ఇస్లామిక్ సెంటర్ కమ్ కన్వెన్షన్ హాల్,ఉర్దూ భాషా పరిరక్షణ, అభివృద్ధి,తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ,మొదటి లాంగ్వేజ్ ఆప్షన్ గా ఉర్దూ భాష,ఉర్దూలో ప్రత్యేక డిఎస్సీ అన్నిరకాల పరీక్షలు, ఉర్దూలోనే ఉర్దూలో నీట్ ను నిర్వహించాలని ప్రధానికి లేఖ.ఇన్ని సంక్షేమ పథకాలు మైనారిటీల కోసం అందించిన కేసీఆర్ ను ముస్లిం సోదరులు ఎన్నటికీ మరువలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నమ్ముకుంటే నట్టేట మునగడం ఖాయమన్నారు.

## అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణ పనులు ప్రారంభం



కేశంపేట, మేజర్న్యూస్ (నవంబర్ 06): కేశంపేట మండలం కోనాయపల్లిలో నూతనంగా నిర్మించతలపెట్టిన అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణ పనులను గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామంలో మురుగునీటి కాలువలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణానికి 4 లక్షలు మంజూరు చేయించారు. అట్టి నిధులతో 140 మీటర్ల అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొప్పరి జంగయ్య ముదిరాజ్, నాయకులు కర్రెడ్ల నర్సింహ్మారెడ్డి, గ్యార సురేష్, సత్యం, మహేందర్, రంగు శ్రీనివాస్, బర్కం జంగయ్య, నర్సింహ్మా, రాజశేఖర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ భూమిని కాపాడాలని తాసీల్దార్‌కు ఫిర్యాదు



కేశంపేట, మేజర్న్యూస్ (నవంబర్ 06): కేశంపేట మండలం సంగెం గ్రామంలోని సర్వేనెంబర్ 20లో ఉన్న వక్ఫ్ భూమిని మైనింగ్ మాఫియా నుంచి కాపాడాలంటూ గ్రామస్తులు షకీల్, సలీంలు గురువారం తాసీల్దార్ రాజేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వక్ఫ్ భూమిలో మైనింగ్ మాఫియా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తున్నారని, మైనింగ్ శాఖకు తప్పుడు సమాచారంతో కూడిన పత్రాలు అందజేసి మైనింగ్ అనుమతుల కోసం ప్రయత్నాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సర్వేనెంబర్ 20 వక్ఫ్‌కు సంభంధించినదని అధికారిక గెజిట్ (31378) నెంబర్ కూడా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే ఆఫ్ వక్ఫ్ ప్రాపర్టీస్‌కు సంభంధించిన దృవపత్రాలను తాసీల్దార్‌కు అందజేసి అక్రమ మైనింగ్‌పై చర్యలు చేపట్టాలని కోరారు.

## ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిపై అనుచిత వాఖ్యలు సహించేది లేదు

### బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గొర్రెంకల రామకృష్ణ



కందుకూరు, మేజర్న్యూస్(నవంబర్ 06): మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిపై చేసిన అనుచిత వాఖ్యలు సహించేది లేదని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గొర్రెంకల రామకృష్ణ ఖండించారు. గురువారం ప్రతిక ప్రకటనలో తెలుపుతూ...సీనియర్ రాజకీయ నాయకురాలు, రాష్ట్రానికి గౌరవం తెచ్చిన మహిళా నాయకురాలుగా గుర్తింపు పొందిన సబితారెడ్డిపై దిగజారుడు మాటలు మాట్లాడిన బీజేపీ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్‌కు తగదన్నారు. శ్రీరాములు మాట్లాడిన మాటలు యావత్ తెలంగాణ మహిళా లోకం సిగ్గుపడేలా ఉన్నాయని, ఒక వ్యక్తిపై మాట్లాడేటప్పుడు స్థాయిని తెలుసుకుని మాట్లాడాలని, మహిళలకు గౌరవం ఇవ్వని వ్యక్తులు అజ్ఞానిగా మిగిలిపోతారని అటువంటి వ్యక్తి భవిష్యత్ ఉండదని ఆయన పేర్కొన్నారు.మీరు మాట్లాడిన మాటలు భేషరతుగా వెనక్కితీసుకుని, బహిరంగగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ పార్టీ పక్షాన నియోజకవర్గంలో ఎక్కడిక్కడ నీలదీస్తామని హెచ్చరించారు.

## వైద్యులు సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలి : డిఎంహెచ్ఓ లలితా దేవి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 06) వైద్యులు, వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిం చకుం డా కచ్చి తంగా సమ యపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి లలి తాదేవి ఆదేశించారు. గురువారం ఆమె ఆమనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి రికార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల పదవి విరమణ చేసిన ఆప్తాల్మిక్ అధికారి చంద్రశేఖర్ ఆసుపత్రికి బహుకరించిన వాటర్ ఫిల్టర్ ఆమె ప్రారంభించారు. కార్యక్రమం కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్వో గీత, వైద్యులు మైమున బేగం, మంజులా దేవి, జయశ్రీ, నాగరాజు, డిపిఓ అక్రమ్, ఎంపీహెచ్ఓ తిరుపతిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు : సీడీపీవో శాంతిశ్రీ



కందుకూరు, మేజర్న్యూస్(నవంబర్ 06):విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని మహేశ్వరం సీడీపీవో శాంతిశ్రీ తెలిపారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని గురువారం మండలంలోని సాంఘీక సంక్షేమ బాలికల కళాశాల,పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.... మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బాల్యవివాహల నుండి వచ్చే అనర్థాలు,పోక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.మెడికల్ ఆఫీసర్ సంధ్య మాట్లాడుతూ.. వివిధ రకాలైన మత్తుపదార్థాలతో ఆరోగ్యంపై దుష్ప్రభావాలను వివరించారు. ఎస్.ఐ మహేందర్ మాట్లాడుతూ...మత్తుతో జీవితం చిత్తు అవుతుందని, కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని, సమాజం చిన్న చూపు చూస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఇందిర, అంగన్వాడీ టీచర్లు యశోధ, సుమతి,దీప,ఆశాలు, పీహెచ్‌సీ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి : ఎస్ఐ సీతారాం రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 06) సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సీతారాం రెడ్డి సూచించారు. గురువారం ఆమనగల్లు బస్టాండ్ లో ఆయన వాల్ పోస్టర్ల ద్వారా సైబర్ నేరాల పట్ల ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరగాళ్లు ఆన్ లైన్ జాబ్ ల పేరుతో వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్ ల పేరుతో అమాయకులకు ఎరవేసి మోసాలకు పాల్పడుతున్నారని ఆయన వివరించారు. మోసగాళ్ల పట్ల నిరుద్యోగులు, గృహిణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారిచే మోసపోతే బాధితులు వెంటనే పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# చెవెళ్ల దుర్ఘటనకు శ్రద్ధాంజలి

**● రోడ్డుల పునర్నిర్మాణం కోసం వికారాబాద్‌లో నిరసన ర్యాలీ ● సకలజనుల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థుల భారీ నిరసన ర్యాలీ**




వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః మిర్జాగూడ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళిగా, రోడ్డుల పునర్నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, వైద్యులు, ఉపాధ్యాయ సంఘాలు ర్యాలీ నిర్వహించారు. సినిమాక్స్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. "ప్రమాద రహిత రహదారులు కావాలి", "ప్రాణాలకు విలువ ఇవ్వాలి" వంటి నినాదాలతో జిల్లా అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు ప్రతిరోజూ రోడ్లమీద పోతున్నా, ప్రభుత్వాలు మాత్రం మౌనం వీడడం లేదని పాల్గొన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల పునర్నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించకపోతే, మరింత పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా కు డిమాండ్ప్రభుత్వంలో జవాబుదారీతనాన్ని తీసుకురావాలి అంటే ప్రతిరోజు లక్షలమంది రోడ్డు ప్రయాణంలో సురక్షితంగా ఉండాలంటే రోడ్ల నిర్మాణము నిరంతర పర్యవేక్షణ ఆర్టిఓ అధికారుల నిర్లక్ష్యము మరియు ఆర్టీసీ డిపార్ట్మెంట్లో నిర్లక్ష్యము తగ్గాలంటే గత పది సంవత్సరాల లో చేవెళ్ల వికారాబాద్ ప్రాంతానికి ప్రజాప్రతినిధులు చేసిన ద్రోహానికి ప్రభుత్వంలో మున్ముందు జవాబుదారీతనాన్ని పెంచడానికి మిర్జాగూడ దుర్ఘటన కు న్యాయం చేయాలంటే రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైనా కూడా కనీస వసతలెటువంటి రోడ్ల విషయంలో ప్రభుత్వాన్ని సమ్మెల ద్వారా నిరసనల ద్వారా మేల్కొల్పవలసి వస్తుందంటే ప్రస్తుత పాలకులు ఎంత నిర్లక్ష్యంగా మరియు ప్రజా సంక్షేమము పట్ల చిత్తశుద్ధి లేని వారనీ అర్థమవుతుంది. సామాన్య ప్రజలు ప్రయాణించే బస్సులో సంఖ్య బస్సుల భద్రత నిరంతరము నేత్రుడుతున్న రోడ్ల యాక్సిడెంట్ల విషయంలో కఠినమైన నిబంధనలు విధించి ప్రతి పౌరుడు బాధ్యతగా మెలిగేటట్లు విలువైన ప్రాణాలని కాపాడే విధంగా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేయాలని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## టీయూడబ్ల్యూజేఐజేయు జాతీయ కౌన్సిల్ నెంబర్‌గా టి. శివకుమార్ గౌడ్




నియామక పత్రాన్ని అందజేస్తున్న యూనియన్ కమిటీ

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 06)** టీయూడబ్ల్యూజే ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా పరిగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుల్కచర్ల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ టి. శివకుమార్ ఎన్నికయ్యారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర సమావేశంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఎంతో కాలంగా పత్రిక రంగానికి సేవాలందించడంతో పాటు, యూనియన్‌లో పలు దాఫ్ఫాలుగా పదవులు పొందారు. ఈ సందర్భంగా గుర్తించిన యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎంపిక చేసినట్లు టిడబ్ల్యూజేఐజేయు వికారాబాద్ జిల్లా ప్రకటించడం జరిగింది.గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, పరిగి నియోజకవర్గ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం పరిగి నియోజక అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ**

**వికారాబాద్, మేజర్ న్యూస్(నవంబర్ 06)ః** వికారాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని నిరసన తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ మాట్లాడుతూ ....తెలంగాణలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్‌షిప్‌లు దాదాపు 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం తన ఎన్నికా ప్రణాళికల్లో (మానిఫెస్టో) స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, ఈ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో పూర్తి అశ్రద్ధ చూపుతోంది. ఈ ఆలస్యం వల్ల విద్యార్థులు భారీ మొత్తాల్లో ఫీజు రుణాల్లో చిక్కుకుని, చదువు ఆపివేసే పరిస్థితికి దిగబడ్డారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీలను మోసం చేయడమే కాక, విద్యార్థుల భవిష్యత్తును బెదిరించే చర్య! అని అన్నారు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ పై అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయడం లేదని అన్నారు. విద్యార్థుల పైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు అదే విదంగా ఒక వైపు ప్రైవేట్ కాలేజీలు స్కాలర్‌షిప్ల కోసం బంద్ నిర్వాహిస్తుంటే మరోపక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలపై విజిలెన్స్ దాడులు నిర్వాహిస్తు ప్రైవేట్ కళాశాల యజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయిస్తు వేదిస్తున్నా పరిస్తితి ఉంది . విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం డబ్బులు కడితేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలాను అడ్డుకుంటామని అన్నారు భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్,ఖలీమ్, జునైద్ ,శివ, తదితరులు పాల్గొన్నారు .




## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించాలి

**● చెకుముకి సైన్స్ సంబరాలగోడపత్రిక ఆవిష్కరణలో కీసర ఎంఈఓ జమదగ్ని**




**కీసర, మేజర్ న్యూస్,(నవంబర్ 06):** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించాలి అన్ని చెకుముకి గోడపత్రిక ఆవిష్కరణ లో కీసర ఎంఈఓ జమదగ్ని అన్నారు. కీసర మండల విద్యాశాఖ కార్యాలయంలో "చెకుముకి" సైన్స్ సంబరాల 2025 గోడపత్రికను ఆవిష్కరణ కార్యక్రమంలో కీసర ఎంఈఓ జమదగ్ని మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు దిశగా చెకుముకి వేదిక సానుకూల పాత్ర పోషిస్తోందన్నారు. పాఠశాల స్థాయిలో గోడపత్రికలు, సైన్స్ ఫెయిర్‌లు, ప్రతిభా పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ప్రతిభ వెలికితీయవచ్చని పేర్కొన్నారు.జెవివి నాయకులు శేషగిరిరావు మాట్లాడుతూ.. చెకుముకి పరీక్షలు నిర్వహిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్న అన్నారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21 న నాగారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జెవివి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కలలపై కాంగ్రెస్ కత్తి

**● 10,500 కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ● విద్యార్థుల భవిష్యత్తు చీకట్లోకి నెడుతున్న ప్రభుత్వం ● బీజేపీ సీనియర్ నాయకులు పోరాల అనంతయ్య**

**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః** తెలంగాణలో ఉన్నత విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందని బీజేపీ సీనియర్ నాయకులు పోరాల అనంతయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ "రాష్ట్రంలోని వేలాది కాలేజీలు మూతబడే దశకు చేరుకున్నాయి. కారణం కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకు ముందు ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను సంవత్సరాలుగా విడుదల చేయకపోవడమే. రూ. 10,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో కాలేజీలు నడపలేని స్థితిలోకి చేరాయి. మేనేజ్‌మెంట్లు నిధుల కోసం తంటాలు పడుతుండగా, ప్రభుత్వం మాత్రం మౌనం వహిస్తోంది.""పేద విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. హాస్టల్ ఫీజులు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడంతో వారు కష్టాల్లో కూరుకుపోతున్నారు.

ఇదేనా ప్రజల ప్రభుత్వం విద్యార్థుల కన్నీళ్లు కూడా కనబడకపోతే ఆ ప్రభుత్వానికి మిగిలేది అవినీతి మచ్చే!" అని పోరాల అనంతయ్య తీవ్రంగా విమర్శించారు."వెంటనే రూ.10,500 కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి తెలంగాణ రాష్ట్రంలో 2,500 విద్యాసంస్థలు మూతపడటం దారుణమని పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రస్తుత ప్రభుత్వం.విద్యా రంగంపై ఎలాంటి దృష్టి పెట్టడం లేదు. బీఆర్ఎస్ పాలనలోనే విద్యా వ్యవస్థ బలహీనపడింది, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దానిని మరింత దారుణ స్థితికి తీసుకెళ్తోంది. పేద పిల్లల విద్య, ఉపాధ్యాయుల భద్రత, ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులపై వెంటనే చర్యలు తీసుకోవాలని" ఆయన డిమాండ్ చేశారు.



## నూతన మొబైల్ ఫోన్ షో రూమ్‌ను ప్రారంభించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 06):**దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ గ్రామ పార్టీ నాయకులు గణేష్ నూతన మొబైల్ షాప్ పరిగి పట్టణంలోని గంజి రోడ్డులో ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దోమ మాజీ జడ్పీటీసీ నాగి రెడ్డి, పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, బుద్లాపూర్ ఉప సర్పంచ్ శివరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ సన్నిధిలో దేవాదాయశాఖ కమీషనర్ హరీష్



**కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 06):** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఎస్.హరీష్ దంపతులు సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్.స్నేహలతలు కమీషనర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సత్కరించారు. గర్భగుడిలో అమ్మవారిని దేవాదాయశాఖ కమీషనర్ తన సతీమణితో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఉత్సవ నిర్వాహకులు అరుణ్‌నాయక్, భాస్కర్ నాయక్, ఆలయ అర్చక, ఉద్యోగులు మాధారం యాదగిరిగౌడ్, బి. చంద్రయ్య, బీచ్యనాయక్, భాను ప్రకాష్, వెంకటరమణ, కృష్ణ , శ్రీనివాస్, రాములు వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



గర్భగుడిలో మైసమ్మ దేవతను దర్శించుకుంటున్న కమీషనర్ దంపతులు



# తాండూరులో ధర్నాకు దిగిన 25మందిపై కేసులు నమోదు

- పోలీస్ జవాన్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసులు నమోదు
- వివరాలు చెప్పేందుకు ఫోన్స్ లిఫ్ట్ చేయని డిఎస్‌పి, టౌన్ సీఐలు
- కేసులు నమోదు చేయడం దుర్మార్గం అంటున్న విద్యావేత్తలు
- తాండూరు పోలీస్‌లకు అక్రమ ఇసుక, అక్రమ కబ్జాలు, మట్కా, రేషన్ బియ్యం, కనిపించడం లేదా, అంటున్న యువత

**తాండూరు,మేజర్ న్యూస్, (నవంబర్ 06):** తాండూరు పట్టణంలో మూడు రోజుల క్రితం తాండూరు నుండి హైదరాబాద్ వరకు గల రోడ్డు సమస్యపై ధర్నా, నిరసన చేసిన 25మందిపై తాండూరు టౌన్ పోలీస్‌లు పలు సెక్షన్ కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసుల వివరాలు గురువారం నాడు బట్టబయలు కావడం, కేసుల్లో ఉన్న వారు టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లడంతో ఎక్కడ చూసిన ఇదే రచ్చ సాగుతుంది. చేవెళ్ల దగ్గర లోజరిగిన బస్ ప్రమాదం సంఘటన లో మొత్తం 19 మంది మృతి చెందడం, ఇందులో తాండూరు నియోజకవర్గం కు చెందిన వారు 13మంది మరణించడంతో రోడ్డు దుస్థితిపై మూడు రోజుల క్రితం రాజకీయ పార్టీలకు అతీతంగా తాండూరు డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని విలియమున్ చౌరస్తా దగ్గర నిరసన, ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ నేతలు మినయించి వివిధ పార్టీ ల నేతలు, పెద్ద సంఖ్యలో యువత, ముఖ్యంగా వారికి మద్దతుగా తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. దింతో తాండూరు




పోలీస్ స్టేషన్‌కు చెందిన అఖీలెస్ అనే కానిస్టేబుల్ ఇచ్చిన పిర్యాదు మేరకు తాండూరు సీఐ సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌లో 25మంది పై కేసులు నమోదు చేశారు వీరి పైన 233,126(2),292,r/w 3(5) BNS సెక్షన్ కింది కేసు నమోదు చేశారు. ధర్నాలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కూడా పాల్గొన్నారు, ఆయన పైన, ఆయన వెంట ఉన్న వారిపైన కేసులు నమోదు చేయలేరు తాండూరు ప్రాంతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య కోసం పోరాటం చేస్తే కేసులు చేయడం ఏమిటీ అని కేసుల్లో ఇరుకున్న వారు సూర్య విలేకరి తో చెప్పారు. ఈ విషయాల గురించి తాండూరు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి, కి. టౌన్ సీఐ సంతోష్ కుమార్ కు, పది సార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయలేరు.

# మంగళం జిన్నింగ్‌లో త్వరలో పత్తి కొనుగోలు చేస్తాం

- కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి
- సుమిత్ర కాటన్ మిల్లులో 2500 క్వింటాళ్లు పూర్తి అయిన వెంటనే

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 06):** పెద్దేముల్ మండల మారేపల్లి శివారులోని మంగళం జిన్నింగ్ మిల్‌లో త్వరలో సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభం చేస్తామని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి (ఏఎంసీ) వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి అన్నారు. గురువారం సూర్య మేజర్ న్యూస్‌లో సీసీఐ ప్రారంభం చేశారు ... కొనుగోలు మరిచారు అనే శీరిషకతో వచ్చిన వార్తకు వైస్‌చైర్మన్‌తో పాటు ఏఎంసీ అధికారులు స్పందించారు. ఈ నెల 2న మండలంలోని ఏ-1 సుమిత్ర కాటన్ మిల్‌తో పాటు ఏ-2 మంగళం జిన్నింగ్ మిల్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన విషయం వాస్తవమని, ఒకే సారి రెండు సెంటర్‌లల్లో పత్తి తుకాలు ప్రారంభం చేయడానికి ప్రభుత్వం నుండి వీలు లేనందున సుమిత్ర కాటన్ మిల్‌తో పాటు మంగళం జిన్నింగ్ మిల్‌లో కూడ పత్తి కొనుగోలు ప్రారంభం చేయడం జరుగుతుం దన్నారు. ఏ-1 సుమిత్ర కాటన్ మిల్‌లో 2500 క్వింటాళు పత్తి కొనుగోల్లు పూర్తి అయిన వెంటనే మంగళం జిన్నింగ్ మిల్‌లో ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. గురువారం నాటికి వేయ్యి క్వింటాళ్లు దాటిందని వైస్ చైర్మన్ నారాయణరెడ్డి తెలియచేశారు. ఈ విషయాన్ని వ్యవసాయ మార్కెట్ సెక్రటరి ముఖ్రంకాన్‌తో పాటు చైర్మన్ ఆంజయ్యతో మాట్లాడడం జరిగిందన్నారు. జిల్లాలోని పెద్దేముల్ కాటన్ మిల్లులు ద్వార ఎక్కువ మోతాదుల్లో పత్తి కొనుగోలు జరిగేల కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎక్కడికి పత్తి కొనుగోలుకు తీసుకోచ్చిన అందరికి సమానంగా ప్రభుత్వం చుస్తుందన్నారు. రైతులు పండించిన పత్తిని పూర్తి స్థాయిలో ఖరీదు చేయడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగ పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలల్లో విక్రయాలు చేసుకోని ప్రభుత్వం ఇస్తున్న రూ.8110 ధరను దక్కెల చుసుకోవాలన్నారు. మంగళం జిన్నింగ్ మిల్‌లో మాత్రం రెండు రోజుల్లో కొనుగోలు ప్రారంభం అవుతుందన్నారు.




# అందేలా శ్రీరాములు వ్యాఖ్యలను ఖండించిన షర్ఫుద్దీన్ హమేద్



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 06):** మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, తెలంగాణ రాష్ట్ర మొదటి మహిళా హోమ్ మంత్రి, మాజీ విద్యాశాఖ మంత్రి పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డిపై బీజేపీ నాయకుడు అందేల శ్రీరాములు యాదవ్ చేసిన అత్యంత అనుచిత, దిగజారుడు, అమర్యాదకర, దారుణమైన వ్యాఖ్యలను జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళలను గౌరవించే పద్ధతి బిజెపి నాయకులు అందేలా శ్రీరాములుకు తెలియదా అని ప్రశ్నించారు.రాజకీయ విభేదాలు ఉండొచ్చు, కానీ ఒక మహిళా నాయకురాలిపై వ్యక్తిగతంగా ఇంత నీచమైన, హీనమైన, స్థాయిలో దాడి చేయడం అనైతికం ఇది బీజేపీ నాయకుల దివాలాకోరు మనస్తత్వాన్ని, మహిళా ద్వేషాన్ని బట్టబయలు చేస్తుందన్నారు.

సబితా ఇంద్రా రెడ్డి రాష్ట్ర చరిత్రలో మొదటి మహిళా హోమ్ మంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, ఐదుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు అనిర్వచనీయ సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని, ఆమె సేవలు రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అలాంటి గొప్ప నాయకురాలి పట్ల అందేలా శ్రీరాములు తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.అందేల శ్రీరాములు యాదవ్ వెంటనే తన నీచ వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అందేల శ్రీరాములు పై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. మహిళల గౌరవాన్ని కాలరాస్తున్న ఇలాంటి వారిని తెలంగాణా సమాజం తగిన గుణపాఠం చెబుతుందని తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదలకువరం...:మాజీ ఎంపిటిసి

**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(నవంబర్ 06):** దౌల్తాబాద్ మండల కేంద్రనికి చెందిన రాసూరి రామప్పకు 64,000లు కుర్మని నవ్యకు 50,000లు బురదని మహేందర్ కు 35.000లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం సహయనిది ద్వారా పేద ప్రజలకు అండగ ఉంటుంది అన్నారు. కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏ తిరుపతి రెడ్డి మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రావు ప్రత్యేక చొరవతో పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు.



# మాజీ మంత్రి మహిళాపై వ్యాఖ్యిలు అసహ్యాం

- "సబితా ఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు... ఖండించిన బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు తిమ్మని గిరీష్"
- 'మహిళల గౌరవం దెబ్బతీసే వ్యాఖ్యలకు బిజెపి అందెల శ్రీరాములు క్షమాపణ చెప్పాలి"
- "రాజకీయాలలో మర్యాద మరిచిన బిజెపి నేతలు"

**బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 06):** యావత్ దేశ, తెలంగాణ మహిళా మణులను గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేయడం అవమానం చేసిన భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల బహిర్గతంగా క్షమాపణ చెప్పాలని ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తిమ్మిని గిరీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ తొలి మహిళా విద్యాశాఖ మంత్రి, ప్రజాదరణ పొందిన నాయకురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పై చేసిన అసభ్యకర మరియు అనుచిత వ్యాఖ్యలను బి ఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు తిమ్మని గిరీష్ తీవ్రంగా ఖండించారు.మహిళలపై ఇలాంటి తక్కువ స్థాయి వ్యాఖ్యలు చేయడం సమాజం తలదించుకునే విషయం. రాజకీయ విభేదాలు వేరే, కానీ మహిళా నాయకురాలిని అవమానించే విధంగా మాట్లాడటం అసహ్యం అని అన్నారు. అలాంటి మాటలతో బీజేపీ నేతలు మహిళల పట్ల ఎంత గౌరవం కలిగి ఉన్నారో స్పష్టమవుతోంది అని యావత్ తెలంగాణ మహిళా మణులు చూసి సరైన బుద్ధి చెప్పాలన్నారు.అంతేకాక, ఆయన బీజేపీ నేత అందెల శ్రీరాములు యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రజా క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. మహిళలను గౌరవించడం మన సంస్కృతి, అలాంటి విలువలు మరిచిపోయిన వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. సబితా ఇంద్రారెడ్డి తన ప్రజాసేవ, విద్యా రంగ అభివృద్ధి, మహిళా సాధికారత పట్ల చేసిన కృషి వల్ల వేలాదిమందికి ఆదర్శంగా నిలిచారు. ఆమెపై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం ద్వారా బీజేపీ అసలు మనస్తత్వం బయటపడింది అన్నారు. మహిళా గౌరవం కాపాడే సమాజం కావాలని పిలుపు తిమ్మని గిరీష్ ప్రజలను ఉద్దేశించి మహిళల గౌరవం కాపాడడంలో అందరూ బాధ్యత వహించాలన్నారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసే వారిని సామాజికంగా బహిష్కరించాలిని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలు ఉండాలి, మాటల్లో మర్యాద ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు నేతలు మహిళలను ఉద్దేశి ఇలా మాట్లాడటం వల్ల మహిళలు తగదని హెచ్చరించారు. యావత్ తెలంగాణ మహిళా మణుల ముందు క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.



# వీధి వ్యాపారుల అభ్యున్నతికి చర్యలు వేగవంతం

● లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్ ● మల్కాజిగిరి, ఉప్పల్ సర్కిళ్ల జెఎంఎల్‌బీసీ-బీఎల్‌బీసీ సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, నవంబర్, 6:**
జిల్లాలో మల్కాజిగిరి, ఉప్పల్ జిహెచ్ఎంసీ సర్కిళ్లు, బోడుప్పల్, పీర్జాదిగూడ మునిసిపాలిటీల పరిధిలో సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన జెఎంఎల్‌బీసీ/బీఎల్‌బీసీ (జాయింట్ మునిసిపల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ / బ్రాంచ్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ) సమావేశం గురువారం ఉప్పల్ జిహెచ్ఎంసీ కార్యాలయంలో కెనరా బ్యాంక్ ఉప్పల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి జిహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున, ఉప్పల్ జిహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సి. శివప్రసాద్, లీడ్ బ్యాంక్ సిబ్బంది, కాప్రా సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సిఓలు), వివిధ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు, అధికారులు, ఎల్‌బిఒ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో అడ్వాన్స్‌మెంట్ క్రెడిట్ ప్లాన్ లక్ష్య సాధనతో పాటు నామినేషన్, ఆర్ఈకెవైసీ, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ నిధులు, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ సంతృప్త శిబిరాల ప్రాముఖ్యతపై సమీక్ష చేపట్టారు. అలాగే ప్రాధాన్యతా రంగాల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, హౌసింగ్, ఎడ్యుకేషన్ లోన్లు, స్వయం సహాయక సంఘాల లింకేజీలు, ప్రధానమంత్రి స్వానిధి మరియు ఇతర పీఎం పథకాల పురోగతిని జిహెచ్ఎంసీ ప్రాజెక్ట్ అధికారుల సహకారంతో పరిశీలించారు.




**వీధి వ్యాపారుల సంక్షేమం దిశగా బ్యాంకులు చురుకుగా పనిచేయాలి:**
ప్రధానమంత్రి స్వానిధి మరియు స్వయం సహాయక సంఘాల పథకాలను వేగవంతంగా అమలు చేసి, వీధి వ్యాపారుల అభివృద్ధికి గరిష్టంగా రుణమంజూరు చేయాలని అన్ని బ్యాంకులకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ సూచించారు. వీధి వ్యాపారులు బ్యాంకు శాఖల్లో ఆలస్యం ఎదుర్కొంటే ప్రతి రోజు వారి ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నందున, లబ్ధిదారులందరికీ ఒకే సందర్శనలో ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రణాళిక చేయాలని, తగిన చెక్‌లిస్ట్ సిద్ధం చేయాలని ఎల్డీఎం స్పష్టం చేశారు. పథకాల పురోగతిని కాలానుగుణంగా సమీక్షిస్తూ, లక్ష్యసాధన దిశగా సమష్టిగా కృషి చేయాలని అధికారులు నిర్ణయించారు.

## ఎంఈఓ కార్యాలయం ఎదుట

# మధ్యాహ్న భోజన కార్మికుల ఆగ్రహం

### సకాలంలో బిల్లులు, జీతాలు చెల్లించాలని డిమాండ్

**మేడ్చల్ మేజర్ న్యూస్, (నవంబర్ 6):**
మేడ్చల్ మండలంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం నిరసన తెలిపారు. బకాయిలుగా ఉన్న బిల్లులు, జీతాలు తక్షణం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ ం "ఎనిమిది నెలలుగా గుడ్డు బిల్లులు, జీతాలు ఇవ్వడం లేదు. మూడు నెలలుగా మధ్యాహ్న భోజన బిల్లులు నిలిచిపోయాయి. ఇలా బిల్లులు ఇవ్వకపోతే కార్మికులు ఎలా వండి విద్యార్థులకు భోజనం పెడతారు?" అని ప్రశ్నించారు.

బియ్యం మాత్రమే ఇచ్చి మిగతా బిల్లులు నిలిపివేయడం నిర్దాక్షిణ్యమని ఆయన పేర్కొన్నారు. "బయట రెండు రూపాయల మిత్తికి సరుకులు తెచ్చుకొని వండుతున్నాం. కొందరు బంగారం కుదువబెట్టి మధ్యాహ్న భోజనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వానికి మాత్రం కనికరం లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిరాణా దుకాణ యజమానులు




సరుకులు ఇవ్వడానికే నిరాకరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో కూడా విద్యార్థుల ఆకలి తీర్చేందుకు కష్టపడుతున్న కార్మికులకు ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు.

"ఇతర పథకాలకు నిధులు ఉన్నాయంటే, మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులకు మాత్రం డబ్బులు లేవా?" అని ప్రశ్నించిన నరేష్, వెంటనే బకాయిలను చెల్లించాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తన ఆధీనంలోనే విద్యాశాఖ ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యా వ్యవస్థ పట్ల, అందులో పనిచేస్తున్న కార్మికుల పట్ల కనీస కనికరమూ చూపడం లేదని విమర్శించారు. తక్షణమే సీఎం స్పందించి బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ప్రేమలత, మండల కార్యదర్శి విజయలక్ష్మి, అధ్యక్షురాలు భాగ్యమ్మ, లత, అరుణ, చంద్రకళ, అమృత, నాగమణి, అంజలి, యాదమ్మ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సేవలో మనోప్రగతి ముందడుగు

● తల్లిదండ్రుల సమావేశంలో ట్రాన్స్ పోర్ట్, ఫిజియోథెరపిస్టు అవసరంపై చర్చ

**ఘట్‌కేసర్,మేజర్ న్యూస్(నవంబర్, 06):**
వికలాంగుల పిల్లల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తున్న ఎదులాబాద్ మనోప్రగతి ఎమ్ ఆర్ కేంద్రం తల్లిదండ్రులను ఒకే వేదికపైకి తీసుకు వచ్చింది. ఘట్కేసర్ మండలంలోని ఎదులాబాద్ గ్రామంలో సోమవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో పిల్లల పురోభివృద్ధికి అవసరమైన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. తల్లిదండ్రులు మాట్లాడుతూ, మరింత మంది విద్యార్థులు కేంద్రానికి చేరాలంటే ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అలాగే ఫిజియోథెరపీ సేవల కోసం ప్రత్యేక ఫిజియోథెరపిస్టును నియమించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి కన్సల్టెంట్ మైత్రేయి, కొడంగల్ ఎన్జీవో ప్రతినిధి శంకర్ పాల్గొని, వికలాంగుల పునరావాస కేంద్రం నిర్వహణ, పనితీరు, ఇంకా అవసరమైన సదుపాయాలపై నిర్వాహకులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, డీపీఎం ఆనంద్, ఏపీయం స్వామి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ శంకర్, వికలాంగులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. నిర్వాహకులు తల్లిదండ్రుల సూచనలను రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర నిర్వహణ సంతృప్తికరంగా కొనసాగుతోందని తల్లిదండ్రులు అభినందించారు.




## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

● పోచారం మున్సిపాలిటీ నేతలతో మల్లారెడ్డి ప్రచారం




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 6) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం వేగం అందుకుంది. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నేతృత్వంలో గురువారం రహమత్‌నగర్, యాదగిరి నగర్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు, సీనియర్ నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, అక్రమ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్ ప్రాథమిక పాఠశాలలో భోజనశాల నిర్మాణానికి భూమిపూజ

### అడ్వాంటా సీడ్స్ సంస్థ 26 లక్షల రూపాయలతో దాతృత్వం




**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్,6)**
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ వార్డు కార్యాలయ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనశాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ భోజనశాల నిర్మాణం కోసం 'అడ్వాంటా సీడ్స్' కంపెనీ సుమారు రూ.26 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ముందుకు రావడం విశేషం. సంస్థ సామాజిక బాధ్యతా కార్యక్రమాల (CSR) కింద పాఠశాల అభివృద్ధికి మద్దతు ఇస్తోందని నిర్వాహకులు తెలిపారు.గతంలో కూడా అడ్వాంటా సంస్థ పాఠశాలకు అవసరమైన సదుపాయాలను కల్పించిందని, విద్యార్థుల సౌకర్యార్థం ఈ భోజనశాల నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ం "పాఠశాల అభివృద్ధి పట్ల చూపిన దాతృత్వం పట్ల అడ్వాంటా కంపెనీకి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, అడ్వాంటా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి డెంటల్ కాలేజీ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం




**మేడ్చల్, మేజర్ న్యూస్ నవంబర్ 6:**
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో మల్లారెడ్డి మెడికల్ డెంటల్ కాలేజీ ఆధ్వర్యంలో నూతనకల్ గ్రామంలో పాఠశాలలో దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామస్తులు దంతాలకు సంబంధించిన పరిశుభ్రత గురించి నోటి శుభ్రత పోషకాహారం వ్యాధి నివారణ వంటి అంశాలపై మల్లారెడ్డి మెడికల్ కాలేజీ జూనియర్ వైద్యులు వివరించారు. మొబైల్ డెంటల్ బస్సులో 350 మంది విద్యార్థులకు 45 మంది గ్రామస్తులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో కొందరికి అక్కడికక్కడే శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాడ్గుల, ఇర్విన్ పిహెచ్‌సిలను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ

- ఇబ్రహీంపట్నం డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ సుధామాధురితో కలిసి రెండు పిహెచ్‌సిల సందర్శన
- మాడ్గుల పిహెచ్‌సి స్థానంలో 30పడకల సిహెచ్‌సి నిర్మాణ నేపథ్యంలో ప్రత్యామ్నాయ భవన పరిశీలన, వైద్యులు, సిబ్బందికి సూచనలు
- మాడ్గుల ప్రభుత్వ ఆరోగ్యకేంద్రానికి రెగ్యులర్ వైద్యులను కేటాయించనున్నట్లు వెల్లడి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు మండల పరిధిలోని ఇర్విన్ పిహెచ్‌సిని గురువారం రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిణి లలితాదే వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ సుధామాధురితో కలిసి ఆమె ముందుగా మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రి రికార్డులు పరిశీలించి రోగులకు అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న మందుల వివరాలను పిహెచ్‌సి ఇంచార్జ్ వైద్యులు డాక్టర్ మోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుతమున్న పిహెచ్‌సి భవన స్థానంలో ఇటీవలే ప్రభుత్వం మంజూరుచేసిన 30పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం చేయనుండడంతో పిహెచ్‌సిని తాత్కాలికంగా మాడ్గుల నూతన గ్రామపంచాయతి కార్యాలయానికి మార్చేలా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ టాయిలెట్లు లేకపోవడాన్ని గుర్తించి వాటి నిర్మాణం పూర్తయ్యాక పిహెచ్‌సిని గ్రామపంచాయతి భవనంలోకి మార్చనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మాడ్గుల పిహెచ్‌సిలో రెగ్యులర్ వైద్యులు లేక ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విలేకరులు డిఎంఅండ్‌హెచ్ఓ దృష్టికి తేగా తాను డిఎంఅండ్‌హెచ్ఓగా ఇటీవలే బాధ్యతలు చేపట్టానని, జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలను సందర్శించి వివరాలు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇంచార్జ్ వైద్యుడితో సేవలందిస్తున్న మాడ్గుల పిహెచ్‌సికి రెగ్యులర్ వైద్యులను కేటాయించనున్నట్లు వెల్లడించారు. అంతేగాకుండ గ్రామీణ వైద్యులు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, నిబంధనలు అతిక్రమించి మందుల విక్రయాలు, ఇతర వైద్య సేవలు చేసి ఆర్ఎంపిలు, పిఎంపిలపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల పరిధిలోని ఇర్విన్ పిహెచ్‌సికి చేరుకొని రికార్డులు పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డిఎంఅండ్‌హెచ్ఓ మాడ్గుల పిహెచ్‌సిని సందర్శించిన సమయంలో ఇంచార్జ్ వైద్యులు డాక్టర్ మోహన్, హెచ్ఈఓ దయాకర్, ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యసిబ్బంది ఉండగా ఇర్విన్ పిహెచ్‌సి సందర్శన సమయంలో ఇర్విన్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రఘురాంనాయక్, ఫార్మాసిస్టు కృష్ణయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

# నందిగామలో శివయ్యకు ఘనంగా రుద్రాభిషేకం





నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): నందిగామ మండల కేంద్రంకు చెందిన కుంచం సంతోష్‌కుమార్, స్వప్న దంపతుల నివాసంలో శివుడికి రుద్రాభిషేక కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా వేదపండితులు సతీష్‌కుమార్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య రుద్రాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కుంచం సంతోష్‌కుమార్, స్వప్న దంపతులు తమ కుటుంబీకులతో కలిసి శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందంగా వుండాలని రుద్రాభిషేకం నిర్వహించ డం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగం గుప్త, శ్రావణి, స్వాతి, రేణుక, పూజ ,భారతమ్మ, విద్యావతి, కవిత, సంయుక్త ,సమీక్ష , రితిక, సాన్విక, శృతిక్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బి జె ఎం సి లో సమీక్షా సమావేశం నిర్వహించిన కమిషనర్




గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 06) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ శరత్ చంద్ర. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సమావేశం నిర్వహించారు. వీటితోపాటు కార్పొరేషన్ పరిధిలోని త్రాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలపైన. మరియు వార్డు వారిగా కార్యాచరణ ప్రణాళిక. పారిశుద్ధ్యం పనుల నిర్వహణ. ఫ్రైడే ఫ్రైడే, ట్రేడ్ లైసెన్స్ జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీ చేయుట. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మిషనరీ కొనుగోలు నూతన ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం ఎల్లారీస్ భవన నిర్మాణాల అనుమతులు అక్కిపోయిన సర్టిఫికెట్ల విడుదల అక్రమ నిర్మాణాలపై చర్యలు అడ్వర్టైజ్మెంట్ పన్నుల వసూలు కోర్టు కేసులు నూతన సంఘాల ఏర్పాటు వివిధ లక్ష్యాల సాధన స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, ఆన్ అసైన్డ్ అండర్ అసైన్డ్ పన్ను విధింపు, భువన్ జియో ట్యాగింగ్, ఐ జి ఆర్ ఎస్ రెగ్యులర్, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ వార్డులో అభివృద్ధి పనుల పురోగతి నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వహణ మరియు మరమ్మత్తులు, వన మహోత్సవం నందు టార్గెట్ ప్రకారం పార్కులను ఏర్పాటు చేయుట, బహిరంగ ప్రదేశాలలో ప్రభుత్వ స్థలాలు మొక్కలు నాటుట మరియు వాటి సంరక్షణ, అకౌంట్స్ విభాగం నుండి చెల్లింపులు బ్యాలెన్స్ వివరాలు ఆడిట్ అభ్యంతరాలు వీటితోపాటు సమాచార హక్కు చట్టం 2005 పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు సర్వీస్ మేటర్స్ పై చర్చించడం లాంటి విషయాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వీటన్నిటిని అధికారులు ప్రణాళిక బద్ధంగా పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి. డి. చంద్రశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి రాకేష్, ఆర్వో శివ, శానిటేషన్ అధికారి వెంకట్ రెడ్డి, ఏఈ రాజీవ్, డి ఈ ఓ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు, శానిటేషన్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# బహుళ అంతస్తుల బీభత్సం..

- “ప్రశాంత్ నగర్‌లో నిరుపేదల బతుకులు నీటమునిగెను..”
- సెల్లర్లలో నిల్వ నీటీని మోటార్లతో డ్రైనేజీకి.. నిరుపేదల ఇళ్లలోకి నీటి దండయాత్ర
- “ఇళ్లలోకి %-% డ్రైనేజ్ నీరు వదులుతున్న బడా బాబుల నిర్మాణదారులు”
- గోడలు తడిసి కరెంటు షార్ట్ లు.. భయంతో గడుపుతున్న కాలనీ ప్రజలు”
- “మేము పేదలం కాబట్టే ఎవరూ పట్టించుకోవడం లేదా...? బాధితుల ఆవేదన”
- “మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34, 35వ డివిజన్‌లలో కాలనీవాసుల తీవ్ర ఆందోళన..”









బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 06): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందానగర్, ప్రశాంత్ నగర్ ప్రాంతాల్లో నిరుపేదల జీవితాలు బహుళ అంతస్తుల బీభత్సానికి బలయ్యాయి. బడా బాబులు ఎత్తైత్తుగా కట్టడాలు కడుతుండగా, పక్కనే ఉన్న నిరుపేదల ఇల్లు అక్షరాల నీటిలో మునుగుతున్నాయి.

బడా బాబుల బహుళ అంతస్తుల నిర్మాణాల వల్ల ప్రజల ఇళ్లు నీటమునిగిపోతూ, ఆస్తులు, ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి.

ఈ సంఘటన ఎక్కడో కాదు మీర్ పేట్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తా సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ పక్కన 2000 గజాల్లో జీ ప్లస్ 5 భవనాలు రెండు, పక్కనే 1000 గజాల విస్తీర్ణంలో మరొక భారీ భవనం రెండు సెల్లార్లతో నిర్మాణం వేగంగా సాగుతున్నాయి. ఈ నిర్మాణాల కింద గల రెండు సెల్లార్లలో నీరు ఊరడంతో దానికి తోడు వర్షపు నీటితో నిండిపోవడంతో సేకరమైన నీటిని కాంట్రాక్టర్లు రాత్రిపూట భారీ మోటార్లతో ఆ నీటిని డ్రైనేజీ లైన్లలోకి వదులుతున్నారు. కానీ
డ్రైనేజీ సామర్థ్యం (డయా )తక్కువగా ఉండటంతో, ఆ నీరు పొంగిపొర్లి పక్కనే ఉన్నా కాలనీల్లోకి పేదల ఇళ్లలోకి ప్రవేశిస్తోంది. ఇళ్లలోకి బెడ్ రూమ్ ల్లో నీరు చొరబడటంతో ప్రజల నిత్యావసర వస్తువులు వస్త్రాలు,బియ్యం, పప్పు నీటిపాలు అవుతున్నాయి. రాత్రి 11 గంటలకల్లా నీరు ఇంట్లోకి వస్తుంది. పిల్లలను మంచాలపై కూర్చోబెట్టి రాత్రంతా నీటిని ఎత్తిపోస్తూ, జాగారాలు చేస్తూ నిరుపేదలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.

గోడలంతా తడిసి కరెంటు షార్ట్ అవుతోంది. ఎప్పుడైనా గోడలు కూలిపోతాయేమోనని భయపడుతూ జీవనం సాగిస్తున్నామన్నారు.

ఇళ్లలో బతుకులు నీటిపాలు... అధికారులు నిద్రలో బాధితులు ఆవేదన

నీరు వదులుతున్న నిర్మాణదారులపై ఎవరూ చర్యలు తీసుకోవడం లేదు, అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

గత 20 ఏళ్లుగా ఈ కాలనీలో ఉంటున్నాం. ఎన్నిసార్లు భారీ వర్షాలు పడ్డా ఇంత నీరు ఎప్పుడు ఇంట్లోకి రాలేదు, ఏ వర్షం వచ్చినా ఇలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, ఇప్పుడు మాత్రం బహుళ అంతస్తుల భవనాల వల్లేనే మాకు బతుకులు నరకంగా మారాయని కాలనీవాసులు ఆరోపించారు. గోడలకు నీరు చేరడంతో నిమ్ము తడిసి, బిటలు వడి కరెంట్ వైర్లు షార్ట్ అవుతున్నాయి. రాత్రిపూట ఏ శబ్దం వినిపించిన కూడ కూలిపోతుందేమోనన్న భయంతో ప్రజలు పిల్లలతో కలిసి జాగారాలు చేస్తూ రాతులు గడుపుతున్నారు.

ప్రాణనష్టం జరగకముందే చర్యలు తీసుకోండి

బాధితులు మున్సిపల్ ఉన్నతాధికారులను వేడుకుంటూ..ఇక ఇళ్లలో ఉండడం కష్టంగా మారింది. బహుళ అంతస్తుల నిర్మాణదారులు సెల్లర్ల నీటిని వదలకుండా తక్షణ చర్యలు తీసుకోవాలిని కాలనీ వాళ్లు ఆవేదనతో విజ్ఞప్తి చేస్తున్నారు. ఎవరు పట్టించుకోవడం లేదు అధికారులు వస్తారంటే ఫోటోలు తీసి వెళ్లిపోతారు సమస్య మాత్రం అలాగే ఉంటుంది ప్రశాంత్ నగర్ నివాసి శ్రీరామోజీ నరసింహా చారి ఆవేదనతో అన్నారు. లేనిపక్షంలో ప్రజలు ప్రాణ నష్టం చవిచూడక తప్పదు అని కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై విచారణ కోరుతూ..

స్థానికులు బహుళ అంతస్తుల నిర్మాణాలు అనుమతులతోనా లేక అక్రమంగానా..? అనే అంశంపై మున్సిపల్ ఉన్నతాధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

నిరుపేదల ఇళ్లలో నీరు చేరి ప్రాణ నష్టం జరగకముందే నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కాలనీ వారు హెచ్చరిస్తున్నారు. ఎం ఎం సి కమిషనర్ దృష్టికి వచ్చిన వెంబడే స్పందించి ప్రత్యక్షంగా పరిశీలించాను, నిర్మాణదారులకు సూచనలు ఇచ్చామని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 06):ప్రభుత్వం ఏర్పాటు చేసే వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం పి.నరేం దర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఓప్రకటనలో తెలపుతూ... వానా కాలం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండలంలోని కొత్తూరు గ్రామంలో ఐకెపీ(ఇందిరా క్రాంతి పథం) ద్వారా కొనుగోలు చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ఏ గ్రేడ్ రకం 2389/, సాధారణ రకం 2369/ రూపాయలకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు దళారీల చేతుల్లో మోసం పోకుండా ప్రభుత్వం కేటాయించిన ఐకెపీ సెంటర్లలో ధాన్యం అమ్ముకోవాలని కోరారు.

## ఘనంగా ముగిసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

# ఖో - ఖో క్రీడాకారుల శిక్షణ శిబిరం

### క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్06):**
మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో-ఖో పురుషుల జట్టు గత పది రోజులుగా నిర్వహిస్తున్నటువంటి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో-ఖో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి విచ్చేసి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....
ఈనెల 7వ తేదీ నుండి 9 వరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యే 58వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో-ఖో పోటీలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పాల్గొంటుందని గత పది రోజుల నుండి ప్రతిరోజు ఉదయం సాయంత్రం 18 మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలో చేసినటువంటి పొరపాట్లను సరిదిద్దుకొని మరలా పునరావృతం కాకుండా చూడాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. శిక్షణ శిబిరం నిర్వాహనకు సహకరించినటువంటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు మంజుల . ప్రధాన కార్యదర్శి తోట జయప్రకాష్ కు ధన్యవాదాలు తెలిపారు.ట్రాక్ సూట్స్ తన సొంత నిధులతో సమకూర్చినట్టు. ప్లేయింగ్ కిట్ దుస్తులను సీనియర్ క్రీడాకారుడు మన్మద్ కుటుంబ సభ్యులు వితరణ చేయడం సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి , యుటిఎఫ్ మండల అధ్యక్షుడు తిరుమలేష్ .ఉపాధ్యాయ బృందం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో - ఖో సంఘం కార్యనిర్వహక కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, సీనియర్ క్రీడాకారులు వినోద్ కుమార్, సోమేష్, మన్మద్, లోకేష్,తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన కేఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 06):**
దోమ మండలపరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన ముద్దం శ్రీనివాస్ యాదవ్ గత 2సం.ల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం బొంపల్లి బిజెపి కార్యకర్తల ద్వారా తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి తన ఆరోగ్యం గురించి తెలుసుకొని అతనికి ఫిజియోథెరపీ కోసం ఆర్థిక సహాయం అందించి తన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్,బిజెపి సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొంగు మలేష్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు శ్రీను,గ్రామ బిజెపి కార్యకర్తలు నరసింహ యాదవ్,మల్లేష్ యాదవ్, మహేందర్ యాదవ్,టీచర్ రాములు,టీచర్ విజయ్ వర్ధన్,డి.శ్రీనివాస్,వేణు, వెంకట్, లింగయ్య, వెంకట్ రాములు,కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పాఠశాలను సందర్శించిన విద్యాధికారి వెంకట్





**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 06):**
దోమ మండల విద్యాధికారి వెంకట్ మండల పరిధిలోని గంజిపల్లి, గంజిపల్లి తండా, కొండయిపల్లి, బడేంపల్లి పాఠశాలలను సందర్శించి పాఠశాలల ఎంరోల్మెంట్,యస్ ఏ1 ప్రశ్న పత్రాలు పాఠ్య పుస్తకాలు, యండియం మెస్సేజ్, టీచర్, స్టూడెంట్స్ ఎఫ్ ఆర్ యస్ రోజువారిగా పంపాడయం డియం మెనూ ఫాల్లో చేయడం, వంట పరికరాలు క్లిన్ చేయడం,సి.గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలి, టీఎల్యంతో విద్య బోధన చెయ్యాడం, లైబ్రరీ బుక్స్ వినియోగం, విద్యార్థుల నోట్ బుక్‌లో రోజు వారీ కార్యక్రమాలు, లైబ్రరీ బుక్స్, తదితర అంశాలు గురించి తెలుసుకున్నారు అలాగే బడేంపల్లి పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది పాఠశాలలో మధ్యాహ్నం భోజనం రుచికరమైన విదంగా చేయాలని మధ్యాహ్నం భోజనం కార్మికులతో మాట్లడటం జరిగింది
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరిపూర్ణ, శ్రీనివాసులు, కన్నయ్య, విజయకుమార్, శ్రీనివాస్,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ సీఆర్ పీ.రెడ్యానాయక్, ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అందరూ కలిసి రావాలి...



### ● సొంత నిధులతో రోడ్డు బాగు చేస్తున్న..
### ● మాజీ వైస్ ఎంపీపీ మాణిక్యం గౌడ్.

**పూడూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 6):** భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని మాజీ వైస్ ఎంపీపీ మాణిక్యం గౌడ్ అన్నారు. గురువారం పూడూర్ మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో శివాలయ వార్షికోత్సవం సందర్భంగా తన సొంత నిధులతో గ్రామం నుండి నాగర్ గూడా వెళ్లే ప్రధాన రోడ్డును జెసిబి సహాయంతో పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.మిట్ట కంకల్ నుండి కడుమూరు వరకు రోడ్డు బురద గుంతల మయంగా ఉన్నందున జాతరకు వచ్చే ప్రజలు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఈ రోడ్డు మార్గాన వెళ్లే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడినట్లు తెలిపారు.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డు కిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి,మట్టి పోస్తున్నామన్నారు.గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ గౌడ్, అనిల్,విష్ణు, అంజి, రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వందేమాతరం సామూహిక గీతాలాపన
## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 06):** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఇందులో భాగంగానే వికారాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10.00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని అన్నారు. కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ముస్లిం మతంపై చేసిన ఆరోపణలు

# తక్షణమే ఉపసంహరించుకోవాలి

### ● తెలంగాణ ముస్లింలకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి.. ● మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ రజాక్



బషీరాబాద్,మేజర్ న్యూస్ (నవంబర్ 06): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన కాకముందు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. ముస్లింలు గౌరవంగానే బతికారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినంక. గత పది సంవత్సరాలు ఆత్మగౌరవంతో బతికారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి. ఆర్ఎస్ఎస్ బుద్ధులు మానుకోవాలి. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ గల్లంత చేస్తాం. ముస్లింల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్ల కోసం ముస్లిం సమాజాన్ని కించపరిచి మాట్లాడి ఓటు రాజకీయం చేయడం తగదు వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని మండల మాజి కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్ హెచ్చరించారు.